# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక


సంపుటి : 01 సంచిక : 297 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శనివారం.15.02.2025 పేజీలు :6 వెల : రూ.4


## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి

LAMBADI'S IKYA VEDIKA (LIVE)
లంబాడీల ఐక్య వేదిక
(Regd.No.1812-2017)

State President
Dr.Rajkumar Jadhav
BSc.MBBS.(MMC)
Mobile No: 9866738443

Date: 14/ 2/2025.

"ఇక అడుక్కోవడం కాదు - అడ్డుకోని నిరసన తెలపటమే ఏకైక మార్గం*

శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా "పిబ్రవరి 15 " నాడు "ప్రభుత్వ అధికారిక సెలవు" అభ్యర్థన పరిగణనలోకి తీసుకోకుండా మా యావత్ గిరిజన బంజారా జాతి మనోభావాలను దెబ్బతీసే విదంగా వ్యవహరిస్తున్న "ప్రభుత్వ తీరుని" ఖండిస్తూ, రేపటి నుండి జరగబోయే మా గురువైన "సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలకు" హాజరు అయ్యే "రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులను, యంపి, యంఏల్ఏ లను ఎక్కడికి అక్కడ అడ్డుకుని శాంతియుతనిరసన తేలపాలని పిలుపునివ్వడంమైనది....!!

NOTE: జయంతికి అధికారికప్రభుత్వసెలవు ప్రకటించడంలో "గిరిజన MP, MLA లు కీలకపాత్రపోషించి G.O సాధించిన అనంతరం మాత్రమే వేడుకలకు హాజరుకావాలి.

State President
Dr.Rajkumar Jadhav

Office: H.No.2-1-25, Rd No.2, Mamatha nagar, Nagole, Hyderabad-500068 Ph: 9963701329, web: livebanjara.org, E-mail: drrajkumarjadhav4@gmail.com




## పుచ్చికాల పూజలో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 14**

పళని అరుల్మిగు దండాయుధపాణి స్వామి వారి క్షేత్రంలో, ఉచ్చికాల పూజలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్ర పవన్ కళ్యాణ్. పూజానంతరం ఆలయ సాంప్రదాయాల ప్రకారం అర్చకులు ఆయనకు స్వామి వారి ఫోటో, తీర్థ ప్రసాదాలు, వేదాశీర్వచనం, వస్త్రాలు అందించి సత్కరించడం జరిగింది.

## కుల గణన సర్వే నా కోసం నా పదవి కోసం చేయలేదు: సీఎం రేవంత్ రెడ్డి!

**కుల గణన సర్వే నా కోసం నా పదవి కోసం చేయలేదు : సీఎం రేవంత్ రెడ్డి!**
**నేను ఆఖరి రెడ్డి ముఖ్యమంత్రిని అయినా ఫర్వాలేదు కార్యకర్తగా మిగిలిపోయేందుకు సిద్ధం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 14**

నేను ఆఖరి 'రెడ్డి' ముఖ్యమంత్రిని అయినా ఫర్వాలేదు, మా నాయకుడు ఇచ్చిన మాట నిలబెట్టేందుకు క్రమశిక్షణ కలిగిన ముఖ్యమంత్రిగా బాధ్యత తీసుకున్నా ఇది నా నిబద్ధత, కుల గణన సర్వే నా కోసం నా పదవి కోసం చేయలేదు త్యాగానికి సిద్ధపడే కులాల లెక్కలు పక్కాగా తేల్చాం . మా నాయకుడి ఆదర్శం నిలబట్టేందుకు నేను కార్యకర్తగా మిగిలేందుకు సిద్ధం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.రాహుల్ గాంధీ ఇచ్చిన మాట మేరకు కుల గణన చేపట్టామన్న రేవంత్ రెడ్డి కులాల లెక్కలను పక్కాగా తేల్చామని, స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో నిర్వహించిన కుల గణన, ఎస్సీ వర్గీకరణపై పవర్ పాయింట్ ప్రజెంటే షన్‌లో ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నా కోసమో, నా పదవి కోసమో కుల గణన చేయలేదన్నారు. కులాల లెక్కలను పక్కాగా తేల్చామని ఆయన అన్నారు. ఇదీ తన నిబద్ధత అన్నారు. కొందరు ఆరోపి స్తున్నట్లుగా కుల గణనలో ఎలాంటి పొరపాటు జరగలేదన్నారు. కుల గణన సర్వేను తప్పుబడితే బీసీలు శాశ్వతంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా కుల గణన జరగాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని తమ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ పార్లమెంటులో నిలదీశారని ఆయన అన్నారు. కుల గణన సర్వే జరగకూడదని మోదీ, కేసీఆర్ కలిసి కుట్ర చేస్తున్నారని ధ్వజమెత్తారు. మోదీ పుట్టుకతో బీసీ కులస్థుడు కాదని, ఆయన ముఖ్యమంత్రి అయ్యాక గుజరాత్‌లో తన కులాన్ని బీసీలోకి తీసుకువచ్చారని ఆయన అన్నారు. మోదీ పేరుకే బీసీ అని, వ్యక్తిత్వం మాత్రం అగ్ర కులమే అని విమర్శించారు.కుల గణన జరిగితే చట్ట ప్రకారం రిజర్వేషన్లు సాధిం చుకోవచ్చని అన్నారు. అధికారిక లెక్కలు ఉంటే బీసీల రిజర్వేషన్లు పెంచాలని సుప్రీంకోర్టు కూడా చెప్పవచ్చని అన్నారు. కుల గణన సర్వే రెండో విడత అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు ఇళ్ల ముందు మేలుకొలుపు డప్పు కొట్టాలని బీసీ సంఘాలకు పిలుపునిచ్చారు. సర్వేలో పాల్గొనకపోతే సామాజిక బహిష్కరణే శిక్ష అన్నారు.

## త్వరలో భూమి మీదకు రానున్న సునీతా విలియమ్స్..

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 14**

హైదరాబాద్: అనుకోని పరిస్థితుల్లో అంతరిక్ష కేంద్రంలో చిక్కుకుపోయిన నాసా వ్యోమగామి సునీతా విలియమ్స్ త్వరలో భూమిపైకి రానున్నారు.. ఆమెతోపాటు అక్కడే ఉన్న బుచ్ విల్మోర్ కూడా కిందకి చేరుకోనున్నాడు. ఈ మేరకు వీరిద్దరు స్పేస్ నుంచి సీఎన్ఎన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. వారికోసం మార్చి 12న స్పేస్ఎక్స్‌కు చెందిన క్రూ-10 అంతరిక్ష నౌకను పంపనున్నారు. నౌకలో కొత్తగా ఐఎస్ఎస్‌లోకి రానున్న వ్యోమగాములు వీరి బాధ్యతలు తీసుకోనున్నారు. తర్వాత మార్చి 19న ఆ నౌకలో తిరిగి భూమి మీదకు తాము బయల్దేరనున్నామని విల్మోర్ తెలిపారు.

## 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్' పనులు గడువులోగా పూర్తవ్వాలి సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, నివాస్ న్యూస్ ఫిబ్రవరి 14**

రాష్ట్రంలో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా తలపెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ కు సంబంధించి నిర్దేశిత గడువులోగా పనులు పూర్తయ్యేలా ప్రణాళికలు ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, విద్యా శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. విద్యా శాఖ ఉన్నతాధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో ఈ స్కూళ్లకు అవసరమైన స్థలాల సేకరణ, ఇతర పనుల పురోగతిని ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గాల్లో ఎక్కడైతే స్థలాల కేటాయింపు ప్రక్రియ పూర్తయిన చోట అనుమతులు, ఇతర పనులను వేగంగా చేయాలని ఆదేశించారు. ప్రతిపాదిత స్థలాలు రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు అనువుగా ఉన్నాయో లేదో ముందుగా పరిశీలించాలని సూచించారు. అనువైన స్థలం లేని ప్రత్యామ్నాయ స్థలాన్ని సేకరించాలని చెప్పారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల కోసం, జిల్లా కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో పర్యటించి త్వరగా స్థలాలను గుర్తింపు ప్రక్రియను పూర్తి చేయాలని, దీనిపై వారం రోజుల్లో నివేదిక అందించాలని ఆదేశించారు. ఇప్పటికే స్థల సేకరణ జరిగిన నియోజకవర్గాల్లో యుద్ధ ప్రాతిపదికన పనులు మొదలు పెట్టాలి. రెండేళ్లలో 105 నియోజకవర్గాల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలతో వంద శాతం పనులు పూర్తికావాలి. వీరనారి చాకలి ఐలమ్మ



మహిళా విశ్వవిద్యాలయ అభివృద్ధికి అవసరమైన నిధులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఈ విశ్వవిద్యాలయంలో భవిష్యత్తు అవసరాలకు తగినట్టుగా పూర్తి స్థాయి ప్రమాణాలతో సరైన మౌలిక వసతులు కల్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

## రోజా చుట్టూ బిగుసుకుంటున్న ఉచ్చు. ఊచలు లెక్కించక తప్పదా?

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 14**

ఆర్కే రోజా టీడీపీ హిట్ లిస్ట్ లో అగ్రభాగాన ఉన్నారు. త్వరలో రోజా అరెస్ట్ తప్పదన్న ప్రచారం జరుగుతుంది ఆర్కే రోజా టీడీపీ హిట్ లిస్ట్ లో అగ్రభాగాన ఉన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పటికీ టీడీపీ నేతల చెవుల్లో మారుమోగిపోతున్నాయి. దీంతో రోజా విషయంలో కూటమి సర్కార్ సీరియస్ గానే ఉందని తెలిసింది. ఈ నేపథ్యంలో త్వరలోనే ఆర్కే రోజాను కూడా త్వరలో అరెస్ట్ చేసే అవకాశాలు లేకపోలేదన్నది పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. నగరి ఎమ్మెల్యేగా ఉన్న ఆర్కే రోజా తర్వాత మంత్రిగా నాటి వైసీపీ హయాంలో బాధ్యతలను స్వీకరించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన 2019 నుంచి 2024 వరకూ ఆర్కే రోజా టీడీపీముఖ్య నేతలపై వ్యక్తిగత విమర్శలు చేశారు. ప్రధానంగా చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్ లపై ఆమె చేసిన వ్యాఖ్యలతో నాడే టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**వంద కోట్ల స్కామ్**

దీంతో పాటు ఆర్కే రోజా టూరిజం, క్రీడల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో జరిగిన లొసుగులను ఆసరాగా చేసుకుని ఆమెపై కేసులు నమోదు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆడుదాం ఆంధ్ర పేరిట గత ప్రభుత్వ హయంలో పెద్దయెత్తున కార్యక్రమాలు చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో భారీగా నిధులు దుర్వినియోగం అయ్యాయని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఆడుదాం ఆంధ్రపేరిట వంద కోట్ల రూపాయల స్కామ్ జరిగినట్లు ఆర్కే రోజాపై టీడీపీ నేతలు సీఐడీకి ఫిర్యాదులు చేశారు. దీనిపై సీఐడీ విచారణ కూడా ప్రారంభించనట్లు తెలిసింది. ఎన్ని నిధులు వెచ్చించారు? ఎంత క్రీడాకారుల కోసం ఉపయోగించారన్న దానిపై పూర్తి స్థాయి విచారణ చేపట్టారు.

**మంత్రిపదవి వచ్చిన తర్వాత.**

ఆర్కే రోజా కూడా తొలుత టీడీపీలో ఉండి తర్వాత వైసీపీలోకి వచ్చిన వారే. వైసీపీలోకి వచ్చిన తర్వాత ఆర్కే




రోజా నగరి నియోజకవర్గం నుంచి 2014, 2019లో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2024లో జరిగిన ఎన్నికలలో మాత్రం ఓటమి పాలయ్యారు. వైసీపీ ఫైర్ బ్రాండ్ గా ముద్రపడిన రోజా తన పదునైన కామెంట్స్ తో టీడీపీ నేతలతో పాటు పవన్ కల్యాణ్ ను కూడా టార్గెట్ చేశారు. అయితే మంత్రివర్గంలో చోటు కోసమే రోజా నాడు చెలరేగి మాట్లాడారన్న వార్తలు కూడా వచ్చాయి. రోజా ఆశించినట్లుగానే కేబినెట్ లో జగన్ చోటు కల్పించారు. 2019లో గెలిచిన వెంటనే రోజాకు మంత్రి పదవి రాకపోవడంతో ఆమె ప్రమాణస్వీకార కార్యక్రమానికి కూడా హాజరు కాలేదు.

**సీఐడీకి ఫిర్యాదుతో**

అయితే మంత్రి వర్గ పునర్వ్యస్తీకరణలో భాగంగా జగన్ ఆమెకు అవకాశమిచ్చారు. క్రీడా, పర్యాటక, యువజన సర్వీసుల శాఖను అప్పగించడంతో ఆమె మరింత రెచ్చిపోయారు. దీంతో కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాగానే పాత్యా సంఘం, కబడ్డీ అసోసియేషన్ లు సీఐడీకి ఫిర్యాదు చేశాయి. వంద కోట్ల రూపాయల స్కాం జరిగిందని వారు ఆరోపించారు కూడా. తాజాగా వల్లభనేని వంశీ అరెస్ట్ కావడంతో ఇక రోజా మెడ చుట్టూ ఉచ్చు బిగుసుకుంటుందన్న వార్తలు వస్తున్నాయి. ఆర్కే రోజా పై కేవలం ఇదే కాకుండా తిరుమలలో దర్శనం టిక్కెట్ల విషయంపై కూడా ఫిర్యాదులు చేసే అవకాశాలున్నాయి. దీంతో రోజాకు రానున్న రోజులు కష్టాలు తప్పవని వైసీపీ నేతలే చెబుతున్నారు.




# బి ఎస్ ఏ అవార్డు సెలక్షన్ కమిటీ మెంబర్ గా కేదాసి మోహన్



వరంగల్ నివాస్ న్యూస్ ప్రతినిధి

కాశిబుగ్గ:బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర సెలక్షన్ కమిటీ మెంబర్ గా దళిత రత్న డాక్టర్:బి ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత కేదాసి మోహన్ ను నియమిస్తూ ఆ సంస్థ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ గారు రిజిస్టర్ పోస్ట్ ద్వారా మోహన్ గారికి అందజేశారు ఈ సందర్బంగా మోహన్ మాట్లాడుతూ లి బి ఎస్ ఏ రాష్ట్ర అవార్డు సెలక్షన్ కమిటీ మెంబర్ గా నియమించిన బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు రాధాకృష్ణ కి కృతజ్ఞతలు తెలుపుతూ మార్చి 25 న మహారాష్ట్ర పూణేలో నిర్వహించే 18 వ నేషనల్ కాన్ఫరెన్స్ లొ అవార్డుల స్వికరణకు గాను దరఖాస్తులు స్వికరిస్తున్నాము మహాత్మా జ్యోతి రావు పూలే డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఎ పి జె అబ్దుల్ కలాం సేవా రత్న సాహిత్య రత్న తొ పాటుగా అనేక రంగాల ద్వారా సామజిక ఉద్యమ కారులు సంఘాసేవకులు కవులు రచయితలు గాయకులు ఈ దరఖాస్తులకు అరవులవుతారు కనుక ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు చేసుకోగలరు పూర్తి వివరాలకు. సెల్ నెంబర్ లొ 9701296568 సంప్రదించగలరు

# బాధితులకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



నివాస్ న్యూస్.ప్రతినిధి

నారాయణపేట జిల్లా.మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో గతంలో సుభాని అనే వ్యక్తి కొంత మంది దగ్గర నుండి ఎక్కువ వడ్డీని ఆశ చూపించి, వారితో దాదాపుగా 150కోట్ల రూపాయలని తీసుకొని, ఎగ్గొట్టి మోసం చేశాడు. వారిని కర్నూల్ లో మొన్న పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మక్తల్ నియోజకవర్గానికి చెందిన బాధితులు నేడు పోలీస్ స్టేషన్ లో ఆందోళన చేయగా, బాధితులకు అండగా ఉంటానని హామీ ఇచ్చిన స్థానిక శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి . ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వంతో మాట్లాడి, సుబాని దగ్గర నుండి అందరు బాధితులకు డబ్బులు అందేలా చూస్తామన్నారు.

# లంచగొండి అరెస్ట్



నివాస్ న్యూస్ ప్రతినిధి

ఫిర్యాదుధారుని కుమారుడి యొక్క వ్యవసాయ భూమిని సర్వే చేయడానికి అధికారిక అనుకూలత చూపేందుకు “ ఫిర్యాదుధారుని నుండి రూ. 15,000/- డిమాండ్ చేసి అందులో నుండి రూ. 12,000/- చలంచం తీసుకుంటూ తెలంగాణ చఅనిశా అధికారులకు పట్టుబడిన నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం, తహశీల్దార్ వారి కార్యాలయంలో కమ్యూనిటీ సర్వేయర్ (అవుట్‌సోర్సింగ్)గా పనిచేస్తున్న లావుడి రవి

# జడ్జి పై చెప్పు విసిరిన జీవిత ఖైదీ పై కఠినంగా చర్య తీసుకోవాలని కోరుతూ బార్ అసోసియేషన్ తరపున కోర్టులో న్యాయవాదుల బహిష్కరణ



నివాస్ న్యూస్ నారాయణఖేడ్

అడిషనల్ మేడం హర్ష మేడం పై జీవిత ఖైదీ శిక్ష పడిన ఖైదీ చెప్పు విరిసిన కారణంగా అందుకుగాను ఖైదీ పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర బార అసోసియేషన్ ఇచ్చిన పిలుపుమేరకు నారాయణఖేడ్ కోర్టులో బార్ అసోసియేషన్ తరపున న్యాయవాదుల విధుల బహిష్కరణ చేశారు రంగారెడ్డి జిల్లా కోర్టులో అడిషనల్ జడ్జిగా పనిచేస్తున్న హర్ష మేడం పై జీవిత ఖైదీ కారాగార శిక్ష విధించిన ఖైదీ మేడం పై కోర్టులో చెప్పు విసిరేయడంతో అందుకోసం రాష్ట్రవ్యాప్తంగా కోర్టులు విధులను బహిష్కరించి ఖైదీకి కఠినంగా శిక్షించాలని విధుల బహిష్కరణ చేశారు అందులో భాగంగానే నారాయణఖేడ్ కోర్టులో న్యాయవాదులు విధులను బహిష్కరించారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ రావు ఉపాధ్యక్షులు భోజిరెడ్డి ఏజిపి సాయిలు న్యాయవాదులు భువనేశ్వరి సంగమేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# నేడు.భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కొత్తపల్లి మండల ప్రథమ మహాసభను విజయవంతం చేయండి

## ఎస్ఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ పవన్ కుమార్



నివాస న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా. మక్తల్ నియోజకవర్గంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తేదీ :15 ఫిబ్రవరి.న జరిగే కొత్తపల్లి మండల ప్రథమ మహాసభను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కోకన్వీనర్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మహాసభ సందర్భంగా స్థానిక భూనేడు జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో ఎస్ఎఫ్ఐ లోగో విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి మాజీ ఎస్ఎఫ్ఐ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వెంకట్, జిల్లా కో కన్వీనర్ పవన్, జిల్లా ఉపాధ్యక్షులు కాశి, మరియు వారు మాట్లాడుతూ స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం అనే లక్ష్యాలతోటి భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ విద్య రంగ సమస్యల పట్ల అనునిత్యం పోరాటం చేస్తూ పేద మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని విద్యార్థులకు అన్ని విధాలుగా పాఠశాలలో సౌకర్యాలు కల్పించాలని నూతనంగా ఏర్పాటు చేసిన కొత్తపల్లి మండలానికి ప్రభుత్వ కళాశాల మరియు జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్లతో రేపు జరగబోయే ఈఎస్ఎఫ్ఐ కొత్తపల్లి మండలం ప్రథమ మహాసభలు విజయవంతం చేయాలని విద్యార్థులు మేధావులు ఉపాధ్యాయులు అందరూ సహకరించాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమానికి విద్యార్థులు పాల్గొన్నారు

# అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన సీడీపీఓ

నివాస్ న్యూస్ ప్రతినిధి

అశ్వారావుపేట : మండలంలోని పలు గ్రామాల్లో గల అంగన్వాడీ కేంద్రాలను శుక్రవారం సీడీపీఓ ముత్తమ్మ తనిఖీలు చేసారు. ముత్తమ్మ సూపర్వైజర్ విజయలక్ష్మి లు గుర్రాలచెరువు,మారుతి నగర్ అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలు బరువులు,స్టాక్ రికార్డ్స్ ను పరిశీలించారు. వారి వెంట ఆయా కేంద్రాల టీచర్ లు,ఆయాలు ఉన్నారు.

# లంచగొండి అరెస్ట్



నివాస్ న్యూస్ ప్రతినిధి

తవ్వబడిన రోడ్డును పునరుద్ధరించడానికి మరియు డి. పి.ఒ. జారీ చేసిన అధికారిక నోటీసును పక్కన పెట్టడానికి అధికారిక అనుకూలత చూపడానికి” ఫిర్యాదుదారుడి నుండి రూ. 3,00,000/- లంచం డిమాండ్ చేసి అందులో భాగంగా రూ. 2,00,000/- తీసుకుంటుండగా తెలంగాణ చఅనిశా అధికారులకు పట్టుబడిన జోగులాంబ గద్వాల జిల్లా పంచాయతీ అధికారి-బోగం శ్యామ్ సుందర్ మరియు అదే జిల్లా లోని ఉండవల్లి మండలం పుల్లూరు గ్రామ పంచాయతి కార్యదర్శి-కేతం ప్రవీణ్ కుమార్

# హలో ఆర్ఎంపి, పిఎంపి చలో హైదరాబాద్

నివాస్ న్యూస్ నర్సంపేట డివిజన్



హలో గ్రామీణ వైద్యుడ చలో హైదరాబాద్ ఈనెల 18వ తారీకు మంగళవారం రోజున తెలంగాణ రాష్ట్రంలోని అన్ని సంఘాల ఉమ్మడి గ్రామీణ వైద్యుల బహిరంగ సభ కు ప్రతి గ్రామీణ వైద్యుడు హాజరు కావాలని అనుభ వ వైద్యుల సంఘాల సమైక్య వరంగల్ జిల్లా అధ్యక్షులు అనుభవ వైద్యులసంఘాల రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ వెంకటనారాయణ పిలుపునిచ్చారు. దశాబ్దాల కాలం నుండి ఆర్ఎంపీల పీఎంపీల చట్టబద్ధత కోసం పోరాడుతున్న తరుణంలో దివంగత ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఒక జీవో No 429/1273 ఇచ్చినారు. వారి మరణానంతరం దశాబ్ద కాలం పాటు ఎలాంటి గుర్తింపు రాలేదు మరల 2024 కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టింది. మరలా ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కావున ఆ జీవో ప్రకారం గుర్తింపు ఇచ్చి గ్రామీణ వైద్యులకు చట్టబద్ధత కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని దానికి అనుగుణంగానే రేపు జరగబోయే ఆర్ఎంపీ, పిఎంపి ల బతుకు భరోసా బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ అధినాయకులు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు దామోదర రాజనర్సింహ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ఎమ్మెల్సీలు ఎమ్మెల్యేలు మన సెలబస్ తయారుచేసిన జన విజ్ఞాన వేదిక ప్రొఫెసర్ బ్రహ్మ రెడ్డి జన విజ్ఞాన దర్శని అధ్యక్షులు రమేష్ రాష్ట్రంలో ఉన్న అన్ని సంఘాల నాయకులు, పాల్గొంటున్నారు గ్రామీణ వైద్య సోదరులు మన కోసం జరుగుతున్న ఈ సమావేశానికి మనం తప్పకుండా హాజరు కావాలని ప్రభుత్వానికి మన బలం చూపించాలని మనవి చేస్తూ ఎవరు ఎన్ని చెప్పినా ఈ మీటింగ్ కు వచ్చి ఈ బహిరంగ సభను విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో అనుభవైద్యుల సంఘాల సమైక్య డివిజన్ కార్యదర్శి కే భరత్ కుమార్, కే వెంకటేశ్వర్లు,జిల్లా నాయకులు బి ధనుంజయ, జలగం రమేష్ నెక్కొండ మండల కార్యదర్శిల ఐలయ్య యాదగిరి సీనియర్ వైద్య సోదరులు సమ్మయ్య మదర్ పాక యాదగిరి కుడికాల సాంబయ్య ఎం వెంకన్న విజయ్ రాములు అశోక్, తదితరులు పాల్గొన్నారు

# కంఠమేశ్వర ఉత్సవాలకు హాజరైన మోకు దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్

నివాస్ న్యూస్ నర్సంపేట



నర్సంపేట మండలం ముత్తోజిపేట గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దేవుడైన శ్రీ కంఠమేశ్వర స్వామి పండుగ ఉత్సవాలు నూతన ఆలయంలో శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ ఉత్సవాలకు గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ నాలుగు రోజుల పాటు జరిగే ఉత్సవాలలో భాగంగా ప్రతి ఇంటి నుండి కుటుంబ సభ్యులతో పాటు బంధువులు నూతన విగ్రహాలను శ్రీ కంఠమేశ్వరుని ఆలయానికి ఊరేగింపుగా తరలి రావడం జరిగిందన్నారు.ఆలయంలో పూజారులు గణపతి పూజ అనంతరం పురుషులకు మాలదారణ చేయడం జరిగిందన్నారు. మాలదారణ అనంతరం కుటుంబ సభ్యులతో హెూమం జరిపించడం జరిగిందని పేర్కొన్నారు.రెండో రోజు శ్రీ కంఠ మహేశ్వర స్వామి, సరమాంబదేవి, రేణుక ఎల్లమ్మ దేవి, వనం మైసమ్మ విగ్రహాల ప్రతిష్టాపన, మూడోరోజు జాలాభిషేకం, సోమవారం బోనాల కార్యక్రమం, మంగళవారం వనభోజనాల కార్యక్రమం ఉంటుందని రమేష్ గౌడ్ వివరించారు. ఈ కార్యక్రమంలో ముత్తోజీపేట గౌడ సంఘం అధ్యక్షులు మంద కుమారస్వామి గౌడ్, ప్రధాన కార్యదర్శి పోశాల రాంబాబు గౌడ్, బొట్టు పెద్ద మనిషి వేముల చిన్న సాంబయ్య గౌడ్, విగ్రహాల దాత మంద రాజు గౌడ్,మంద మహేందర్ గౌడ్, బూర సుమన్ గౌడ్, వేముల నవీన్ గౌడ్,తాళ్లపెల్లి రాంప్రసాద్ గౌడ్,మేరుగు రవి గౌడ్,దుపటిబాబు గౌడ్,పోశాల లక్ష్మినారాయణ గౌడ్, దుపటి మల్లయ్య గౌడ్,కుమార్ గౌడ్, కనుకయ్య గౌడ్, గాదగోని శ్రీనివాస్ గౌడ్, దుపటి చేరాలు గౌడ్,సుదర్శన్ గౌడ్, అశోక్ గౌడ్, దుపటిగాంధీ గౌడ్, బుచ్చిరాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ గారి 286వ జయంతి వేడుకలు













నివాస్ న్యూస్/ నారాయణఖేడ్..



నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని మా ఫంక్షన్ హాల్ లో ఈరోజు బంజారా ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా మా ఫంక్షన్ హాల్లో శ్రీ సంగ్రామ్ మహారాజ్ కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి, ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న,నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం వారు సేవాలాల్ మహారాజ్ గారికి ప్రత్యేక పూజలు చేసి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ముందుగా అందరికీ సేవాలాల్ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు, మరియు నారాయణఖే నియోజకవర్గంలో ఇంత పెద్ద ఎత్తున సేవాలాల్ మహారాజ్ గారి జయంతి ఉత్సవాలు నిర్వహించినందుకు ఎంతో సంతోషంగా ఉంది అన్నారు. మన నారాయణఖేడ్ లో బంజారా భవన్ ను త్వరలోనే ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు శ్రీ సంగ్రామ్ మహారాజ్ కొండాపూర్, ఆశ్రమ పీఠాధిపతి మరియు, దేవిదాస్ మహారాజు మరియు కారుబారి,పూజారులు, ఉద్యోగ సంఘాల నేతలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# మోడీ నాకు మంచి ఫ్రెండ్ : అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 14**



అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ రెండోసారి బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారి ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా పర్యటనకు వెళ్లారు. ఫ్రాన్స్ నుంచి గురువారం రాత్రి అమెరికా చేరుకున్న మోదీ.. వాషింగ్టన్ లో దేశాధ్యక్షుడి అతిథిగృహమైన బ్లేయర్ హౌస్ లో బస చేశారు. అనంతరం వైట్ హౌస్ లో డొనాల్డ్ ట్రంప్, ప్రధాని మోదీ భేటీ అయ్యారు. ఈ భేటీలో కీలక అంశాలపై వారు చర్చించారు. వాణిజ్యం, భద్రత సహా పలు ఇతర అంశాలపై వీరిమధ్య చర్చకు వచ్చాయి. భారత్, అమెరికా దేశాల మధ్య అద్భుతమైన స్నేహ సంబంధాలున్నాయని, రాబోయే నాలుగేళ్ల కాలం లోనూ ఆ సంబంధాలు అలాగే కొనసాగుతాయని ట్రంప్ తెలిపారు. వైట్ హౌస్ లో ట్రంప్, మోదీ ఒద్దరూ పక్కపక్కనే కూర్చొ ని మాట్లాడుకున్నారు. ఈ సందర్భంగా మోదీపై ట్రంప్ ప్రశంసలు కురిపించారు. మోడీ నాకు మంచి ఫ్రెండ్ మోడీని కలవడం గౌరవంగా ఉందని భావిస్తున్న,మోదీ అద్భుతంగా పనిచే స్తున్నారు. అందరూ ఆ విషయమే మాట్లాడుకుం టున్నారు. మోదీ నిజంగా గొప్ప నాయకుడు అంటూ ట్రంప్ అన్నారు. గతంకంటే రాబో యే నాలుగేళ్లు మేమిద్దరం కలిసి పనిచేస్తామని మోదీ అన్నారు. రెండు దేశాలు కలిసికట్టుగా ఉన్నాయని ఇద్దరు నేతలు పేర్కొన్నారు.

# సింగరేణి కార్మికులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి.

## ఈ నెల 20న జరిగే చలో హైదరాబాద్, ఇంద్ర పార్క్ వద్ద మహాధర్నను జయప్రదం చేయండి.పిలుపునిచ్చిన ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షుడు

**కరీంనగర్, నివాస్ న్యూస్ ఫిబ్రవరి 14**




కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్, ఇంద్ర పార్క్ వద్ద మహా ధర్నా ను విజయవంతం చేయాలని కోరుతూ ప్రచారంలో భాగంగా ఈ రోజు సింగరేణి ఆర్.జి.1.డివిజన్ 2 గని వద్ద సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ, ఐ ఎఫ్ టీ యు ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ ప్రచార కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు సింగరేణి కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలు, 6 గ్యారంటీల అమలు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికులకు సొంత ఇంటి పథకం అలాగే 20 లక్షల వడ్డీ లేని రుణం,సింగరేణి పరిరక్షణ, కొత్త భూగర్భ గనులు ,కోల్ బ్లాకులు సింగరేణికి ఇవ్వాలని, వన్ టైం సెటిల్మెంట్ క్రింద మానవత దృక్పథంతో డిపెండెంట్ కార్మికుల మారు పేర్లను సవరించి వెంటనే వారికి ఉద్యోగాలు ఇవ్వాలని,డిస్మిస్ కార్మికులకు తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని, సర్ఫేస్ లో ఖాళీలను పూర్తి చేయాలని,సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు ఇవ్వాలని,ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న జరిగే చలో హైదరాబాద్ ఇంద్ర పార్క్ వద్ద జరిగే మహా ధర్నా లో అధిక సంఖ్యలో కార్మికుల పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ, ఐ ఎఫ్ టి యు నాయకులు ఈ నరేష్, జి మల్లేశం, ఈ రామకృష్ణ, శ్రీకాంత్, ప్రసాద్, ఎం దుర్గయ్య, ఎం కొమరయ్య, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వాలెంటైన్స్ డే అంటే ప్రేమికుల రోజు కాదు వీర జవాన్ల దినోత్సవం!

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 14**




ప్రేమికుల రోజు ఫిబ్రవరి 14 అనగానే ప్రేమికులు బయట, పార్కుల్లో తిరగాలంటే భయపడ తారు. ఎందుకంటే బజరంగ్ దళ్ కార్యకర్తలు కనిపించిన యువ జంటలకు పెళ్లి చేయిస్తారని భయం..! పార్కులు రోడ్ల వెంట జంట లు కనిపిస్తే తాళి కట్టాలని బలవంతం చేస్తారన్న భయాందోళన యువత బయటకు రావాలంటేనే భయపడుతుంటారు. అయితే తామేమి పెళ్లిళ్లు చేసే కార్యక్రమాలు పెట్టుకోలేదని ఫిబ్రవరి 14 అంటే పుల్వామా ఘటనలో అమరులైన వీర జవాన్లను స్మరించుకుని వీర జవాన్ దివస్ గా కార్యక్రమాన్ని నిర్వహించడమే తమ లక్ష్యమని బజరంగ్ దళ్ నేతలు స్పష్టం చేశారు. ప్రేమికుల రోజున బ్యాన్ వాలెంటెన్స్ డే – ప్రమోట్ వీర జవాన్ దివస్ అంటూ నినాదాన్ని వీహెచ్‌పీ, బజ రంగ్ దళ్ నేతలు ఇస్తున్నా రు.తాము నిజమైన ప్రేమకు వ్యతిరేకులం కాదన్నారు. కానీ ప్రేమికుల రోజు పేరుతో వికృత చేష్టలు చేసే విష సంస్కృతికి మాత్రమే వ్యతిరేకమని బజరంగ్ దళ్ కన్వీనర్ శివరాములు అన్నారు. పార్కుల్లో పబ్బుల్లో ఏదైనా క్లబ్బుల్లో ఇతర ప్రైవేటు వాలెంటైన్స్ డే కార్యక్రమాలు పెడితే తప్పకుండా అడ్డుకుంటా మని బజరంగ్ దళ్ నేతలు హెచ్చరించారు. యువతీ యువకులంతా అమరులైన వీర జవాన్లను స్మరించుకుని వీర జవాన్ దివస్‌లో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.దేశ రక్షణలో రాజీలేని పోరాటం చేస్తూ.. వీరమరణం పొందిన అమరులను స్మరించే దినంగా. ఫిబ్రవరి 14న నిర్వహించు కోవాలని విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ సంయుక్తంగా యువతకు విజ్ఞప్తి చేసింది. ప్రేమ ముసుగులో విశృంఖల చేష్టలకు పాల్పడుతున్న యువత కళ్ళు తెరిచి, బుద్ధితో వ్యవహరించాలని అన్నారు.

# గురిజాల,ఇటుకలపల్లి ఏం పి టీ సి లను రెండు ఏం పి టీ సి గా చేయాలి

**నివాస్ న్యూస్ నర్సంపేట**



గురిజాల ఇటుకాల పల్లి ఎంపీటీసీ లను ఒక్కొక్క దాన్ని రెండు ఎంపిటిసిలు చేయాలి.బి ఆర్ ఎస్ మండల కమిటీ డిమాండ్. ఈ రోజు నర్సంపేట రూరల్ మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం వీడుదల చేసిన ఎంపీటీసీ ల ఓటరు లిస్ట్ ప్రకారం

1. బాంజీపేట 1796 ఓట్లు
2. చేంద్రయ్య పల్లి 1909 ఓట్లు
3. రాజు పేట 2025 ఓట్లు
4. లక్నేపల్లి 2547 ఓట్లు
5. కమ్మ పల్లి 2813 ఓట్లు
6. ఇటుకాల పల్లి 4904 ఓట్లు
7. గురిజాల 6029 ఓట్లు

గా విభజించారని ఈ యొుక్క ఎంపీటీసీ లలో గురిజాల అదేవిధంగా ఇటుకాల పల్లి స్థానాలు ఓట్ల పరంగా చాలా పెద్దగా ఉన్నాయనీ ఆయొుక్క ఎంపీటీసీ స్థానాలను ఒక్కొక్క దానిని రెండు ఎంపీటీసీ లు చేయలని డిమాండు చేశారు.అభివృది నిధుల కేటాయింపు లో ఎంపీటీసీ ల పరంగా నిధుల కేటాయింపు జరుగుతుంది కాబట్టి పెద్ద ఎంపీటీసీ లకు అభివృది కీ ఆటంకం కలిగే అవకాశం ఉంది అని అభిప్రాయం వ్యక్తం చేశారు.ప్రజల సౌకర్యం కోసం ఎంపీటీసీలను ఒక్కొక్క దాన్ని రెండు గా విభజించలని తెలిపారు.అదికారులు అప్రజాస్వామికంగా ఎంపీటీసీ ల విభజన చేశారని దానిని మరల పునఃపరిశీలన చెసి విభజించాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహరములు,మోతే పద్మ నాభ రెడ్డి,మోటూరి రవి,కందుల రాజీ రెడ్డి,పుప్పాల బిమయ్య,దార రాజేందర్,పాశికంటి శంకర్ లింగం తదితరులు ఉన్నారు.

# 270 నేవీ ఆఫీసర్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 14**

భారత నౌకా దళంలో 270 షార్ట్ సర్వీస్ కమిషన్ ఆఫీసర్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదలైంది. దీనిద్వారా జనరల్ సర్వీస్ హైడ్రో కేడర్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్, అబ్జర్వర్, పైలట్, లాజిస్టిక్స్ విభాగాల్లోని ఉద్యోగాలను భర్తీ చేస్తారు. ఔత్సాహిక అభ్యర్థులు కనీసం 60 శాతం మార్కులతో బీఎస్ సీ, బీ.టెక్, ఎంఎస్సీ, ఎంసీఏ డిగ్రీ చదివి ఉండాలి. ఫిబ్రవరి 25లోగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

# యువతి తలపై కత్తితో పొడిచి నోట్లో యాసిడ్ పోసి అత్యాచారానికి పాల్పడ్డ నిందితుడు



**అన్నమయ్య జిల్లా నివాస్ న్యూస్ ఫిబ్రవరి 14**

అన్నమయ్య జిల్లా గుర్రంకొండ మండలంలో దారుణం ప్యారంపల్లెకు చెందిన గౌతమి(23) అనే యువతి పై యువకుడి యాసిడ్ దాడి నిందితుడు మదనపల్లి అమ్మచెరువు మిట్టకు చెందిన గణేష్‌గా గుర్తింపు ల తీవ్రంగా గాయపడ్డ యువతిని మదనపల్లి ఆసుపత్రికి తరలించిన కుటుంబీకులు ఏప్రిల్ 29న గౌతమికి – పెళ్లి నిశ్చయం కావడంతో దాడికి పాల్పడ్డ నిందితుడు


# మద్యం సేవించడంలో తెలంగాణ టాప్!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 14**

దక్షిణ భారతదేశంలో అత్యధికంగా మద్యం సేవించే రాష్ట్రాలలో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని కేంద్ర మంత్రి అనుప్రియ పటేల్ రాజ్యసభలో వెల్లడించారు. అయితే మద్యం తాగే వారి శాతం తగ్గిందని మంత్రి తెలిపారు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం 2015–16లో ఏపీలో 35 శాతం, తెలంగాణలో 54శాతం మంది మద్యం సేవించేవారని పేర్కొంది. 2019–21లో ఏపీలో 31 శాతం, తెలంగాణలో 50శాతానికి తగ్గిందని తెలిపింది.

# సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కూల్చివేత



**సికింద్రాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 14**

రాజధానికి తలమానికంగా ఉన్న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ భవనాలు నేలమట్ట మయ్యాయి. ఆధునికీకరణ పనుల్లో భాగంగా.. 1952లో కట్టిన సికింద్రాబాద్ స్టేషన్ ప్రధాన భవనాలను రైల్వే అధికారులు గురువారం కూల్చివేశారు. దీంతో అప్పటి కళలు, సంస్కృతి ఉట్టిపడేలా నిర్మించిన ఈ కట్టడం గత స్మృతిగా మిగిలింది. 1874లో అప్పటి నిజాం నవాబు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను నిర్మించారు.



## చికెన్ తినొద్దు బాబోయ్ అని ప్రభుత్వాలు చెబుతున్నా చికెన్ లేనిదే ముక్క దిగదు అనే ప్రియులకు ఈ నాలుగు తప్పులు అస్సలు చేయకండి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 14**

కోడి మెడ, తోక భాగాలతో పాటు కోడి ఊపిరితిత్తులను తినకూడదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఈ భాగాల్లో హానికరమైన క్రిములు, బ్యాక్టీరియాలు ఎక్కువగా ఉంటాయని, ఇవి ఆరోగ్య సమస్యలకు కారణమయ్యే అవకాశం ఉందని చెప్పారు. అలాగే చికెన్ స్కిన్ ఎక్కువగా తినేవారిలో అనారోగ్యకరమైన కొవ్వులు పేరుకుపోతాయని పలు అధ్యయనాలు తెలిపాయి. అందుకే కార్డియాలజిస్టులు చికెన్ చర్మాన్ని తినవద్దని సలహా ఇస్తుంటారు.

## రేషన్ కార్డు ఇవ్వడం లేదని ఎమ్మార్వో ఆఫీస్‌లో పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ యువకుడు



**కామారెడ్డి, నివాస్ న్యూస్ ఫిబ్రవరి 14**

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం మల్లూరు గ్రామానికి చెందిన సందీప్ గౌడ్ అనే యువకుడు రేషన్ కార్డు ఇవ్వడం లేదని, ఎమ్మార్వో ఆఫీస్‌లో పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు రేషన్ కార్డు గురించి ఎన్నిసార్లు అడిగినా అధికారులు పొంతన లేని సమాధానం చెప్తున్నారని, తిరిగి తిరిగి విసుగు చెందానని ఆగ్రహంతో తన వెంట తెచ్చుకున్న పెట్రోల్ ఒంటిపై పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు

## సికింద్రాబాద్ కంటోన్మెంట్ చికెన్ షాపులపై టాస్క్ ఫోర్స్ అధికారుల దాడి

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 14**

తెలుగు రాష్ట్రాలను బర్డ్ ఫ్లూ వణికిస్తున్న నేపథ్యంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ లోని రసూల్ పురా అన్నా నగర్‌లోని పలు చికెన్ సెం టర్లపై శుక్రవారం ఆరోగ్య, టాస్క్‌ఫోర్స్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. తనిఖీల్లో పలు చికెన్ షాపుల్లో కుళ్లిన చికెన్ భారీగా పట్టుబడింది. 5 క్వింటాలకు పైగా కుళ్లిన చికెన్‌ను ఫుడ్ సేఫ్టీ అధికారులు సీజ్ చేశారు. స్వాధీనం చేసుకున్న కుళ్లిన చికెన్‌ను డెయిరీ ఫాం రోడ్డులోని ట్రెంచింగ్ మైదానం వద్ద గొయ్యి తీసి పాతిపెట్టినట్లు హెల్త్ విభాగం సూపరింటెండెంట్ దేవేందర్ తెలిపారు. అన్నానగర్‌లోని ఓ చికెన్ దుకాణంపై ఫిర్యాదు అందగా ఆహార భద్రత టాస్క్‌ఫోర్స్ అధికారులతో కలిసి కంటోన్మెంట్ అధికా రులు వెంటనే దాడులు జరిపారు. ఎస్ఎస్ఎస్ చికెన్ సెంటర్, రవి చికెన్ సెంటర్ లాంటి దుకాణాలపై దాడులు చేసి. 5 క్వింటాలకు పైగా కుళ్లిన చికెన్‌ను స్వాధీనం చేసుకున్నారు. నగరంలోని పలు వైన్ షాపులు, బార్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లకు తక్కు వ ధరలకు అమ్ముతున్నట్లు గుర్తించారు. మూడు నెలల పాటు కెమికల్స్ కలిపి కోల్డ్ స్టోరేజ్‌లో నిల్వ ఉంచుతు న్నట్లు ఫుడ్ సేఫ్టీ అధికా రులు చెప్పారు. చికెన్ పాడవకుండా ప్రమాదకర మైన ఫార్మలిన్ కలుపుతు న్నట్లు నిర్ధారించారు.




బర్డ్ ఫ్లూ వైరస్ కంటే ప్రమాదకరమైన కెమికల్స్ కలుస్తున్నాయంటూ అధికారుల గుర్తించారు. గతంలో ఇదే షాపుల్లో భారీగా కుళ్లిన చికెన్‌ను పట్టుకున్నారు. చికెన్ షాపుల లైసెన్సు రద్దు చేసి.. వ్యాపారులపై కేసు నమోదు చేశారు.

## ప్రతిరోజు 2000 వేల ఇసుక లారీల రవాణా సిండికేట్ మాఫియా చెక్ పెట్టిన రాష్ట్ర కేంద్ర ప్రభుత్వం లు

### ఖాళీగా వెన్ను తిరుగుతున్న ఇసుక రవాణా లారీలు సుప్రీంకోర్టు హైకోర్టు న్యాయవాది పిట్ట శ్రీనివాస్ రెడ్డి







**నూగురు వెంకటాపురం నివాస్ న్యూస్ ఫిబ్రవరి 14**

ములుగు జిల్లా వెంకటాపురం వాజేడు మండల కేంద్రాలలో ని ఇసుక, అక్రమ తవ్వకాలు గురించి అక్రమ ఇసుక లారీల రవాణా గురించి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తెలియ చేయడం జరిగిందని. గతం లో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు పట్టించుకోకుండా దొంగ చాటుగా ప్రతీ రోజు 2000 లారీల, ఇసుక రవాణా హైదరాబాద్ కు ఇతర ప్రాంతాలు కు సరఫరా చేసే ఇసుక మాఫియా సిండికేట్ కు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో (బ్రేక్) ,చెక్ పడింది. వెంకటాపురం వాజేడు మండలంలోని ఇసుక తవ్వకాలు రవాణా గురించి సుప్రీం కోర్టు న్యాయ వాది పిట్టా శ్రీనివాసరెడ్డి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి ,కేంద్ర ప్రభుత్వం దృష్టికి తెలియ చేయడం జరిగింది. అక్రమంగా పాస్ బుక్ లను సృష్టించి రైతుల పేరిట ఇసుక తవ్వకాలు జరిపి కోట్ల రూపాయలు. నిధులు దోచుకుంటూ గోదావరి పరివాహక ప్రాంతంలో ప్రకృతి జలాలు సమతుల్యాన్ని దెబ్బ తీస్తూ 60 అడుగుల లోతుగా ఇసుక తవ్వకాలు జరిపి రైతులు పంట సాగునీరు బోర్లు బావులు ఎండిపోయి నీరు సరఫరా లేకుండా ఆగిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయి , రైతు కూలీలకు ఉ పాధి అవకాశాలు లేకుండా పోతుందని. ప్రభుత్వం దృష్టికి తెలియ చేయడం జరిగిందని పిట్టా శ్రీనివాసరెడ్డి తెలిపారు. రైతుల, ప్రజల, మేలు కోరి చట్ట విరుద్ధంగా, ఇసుక రవాణా చేసే లారీలు నిలిచి పోయే విదంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తమవుతోంది అని పిట్టా శ్రీనివాసరెడ్డి తెలిపారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి,కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి కి బండి సంజయ్ కి, బీజేపీ ఎల్.పి. లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి కి, ప్రత్యేక ధన్యవాదాలు అభినందనలు పిట్టా శ్రీనివాసరెడ్డి తెలిపారు.

## విద్యార్థులకు ఎగిరి గంతేసే వార్త

### ఇకపై సర్టిఫికెట్లు పోయినా పర్లేదు అపార్ ఐడి ఉంటే చాలు

**హైదరాబాద్ నివాస్ న్యూస్**

ఫిబ్రవరి 14 దేశవ్యాప్తంగా ఉన్నత విద్య అభ్యసించే విద్యార్థులందరికీ 'అపార్ ఐడీ' అందించాలని ఇటీవల కేంద్ర విద్యాశాఖ నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో విద్యాశాఖ ఆ దిశగా చర్యలు చేపట్టింది. వచ్చే జూన్ నాటికి ఈ ప్రక్రియ పూర్తిచేయాలని ఇప్పటికే అన్ని వర్సిటీలు, కళాశాలల యాజమాన్యాలను ఆదేశాలు జారీచేసింది. దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులందరికీ వన్ నేషన్-వన్ స్టూడెంట్ పేరిట 12 అంకెల ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ.. అదే అపార్ గుర్తింపు సంఖ్య ఇవ్వాలని కేంద్ర విద్యాశాఖ నిర్ణయించింది. అందులోభాగంగానే.అపార్ ఐడీలను రూపొందించడంలో జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకుంది అంబేద్కర్ యూనివర్సిటీ. ఇప్పటికే 75 శాతం అపార్ ఐడీలను క్రియేట్ చేసింది. విషయాన్ని రెండ్రోజుల క్రితం జాతీయ




స్థాయిలో నిర్వహించిన సమీక్ష కార్యక్రమంలో రాష్ట్ర కళాశాల విద్యాశాఖ అధికారులు వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల విద్యార్థులకు పూర్తి స్థాయిలో అపార్ ఐడీ క్రియేట్ చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్లుతున్నట్లు తెలిపారు. సాంకేతిక పరమైన సమస్యలు వస్తే నిపుణులు వెంటనే ఆ విద్యార్థికి అవసరమైన సహాయాన్ని అందిస్తూ అపార్ ఐడీ పూర్తి చేసేలా చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. దీంతో కేంద్ర విద్యా శాఖ డిప్యూటీ సెక్రటరీ రోహిత్ త్రిపాటి.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీని అభినందించారు. 100 శాతం అపార్ ఐడీలు అతి త్వరలోనే పూర్తిచేసి రికార్డ్ క్రియేట్ చేయాలన్నారు.

## పుల్వామా ఉగ్రదాడిలో అమరులైన వీర జవాన్లకు నివాళులు.సంగారెడ్డి జిల్లా



**సంగారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ ఫిబ్రవరి 14**

కేంద్రంలో మాజీ సైనిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పుల్వామా ఉగ్రదాడిలో అమరులైన వీర జవాన్లకు నివాళు లర్పిస్తూ స్థానిక ఐబీ కూడలి నుండి కొత్త బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి స్థానిక ఐబీ కూడలి వద్ద అమర వీరుల చిత్రపటాలకు పూలమాలవేసి కొవ్వొత్తులు వెలిగించి నివాళు





లర్పించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షులు దశరథ్ ప్రతినిధులు యువజన సంఘాల సమితి అధ్యక్షులు కూన వేణుగోపాల్ రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల మల్లికార్జున్ పాటిల్ పోరంపర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీధర్ మహేందర్ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి మహేష్ కుమార్ అధ్యక్షులుహరి కిషన్ సంయుక్త స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు ఇతర ప్రజా సంఘాల నాయకులు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## ఆసియాలో సంపన్న కుటుంబాల జాబితా అగ్రస్థానం సహా టాప్-10లో 4 భారతీయ ఫ్యామిలీలు!

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 14**

ఆసియాలో అత్యంత సంపన్న కుటుంబాల జాబితాను రిలీజ్ చేసిన బ్లూమ్‌బర్గ్ అత్యంత ధనిక ఫ్యామిలీగా రూ. 7.86లక్షల కోట్ల సంపదతో ముకేశ్ అంబానీ కుటుంబం నాలుగో స్థానంలో మిస్త్రీ కుటుంబం (రూ. 3.25 లక్షల కోట్లు) ఏడు, తొమ్మిదో స్థానాల్లో వరుసగా జిందాల్, బిర్లా ఫ్యామిలీలు ఆసియాలోనే అత్యంత సంపన్న కుటుంబాల జాబితాను తాజాగా బ్లూమ్‌బర్గ్ రిలీజ్ చేసింది. ఈ జాబితాలో మన భారతీయ కుటుంబం అగ్రస్థానంలో నిలిచింది. అలాగే జాబితాలో టాప్-10లో నాలుగు భారతీయ ఫ్యామిలీలు చోటు దక్కించుకోవడం విశేషం. కాగా, ఆసియాలో అత్యంత ధనిక ఫ్యామిలీగా రూ. 7.86లక్షల కోట్ల సంపదతో ముకేశ్ అంబానీ కుటుంబం అగ్రస్థానాన్ని సొంతం చేసుకుంది. అలాగే రెండో స్థానంలో థాయ్‌లాండ్‌కు చెందిన చీరావనోండ్ కుటుంబం (రూ. 3.70లక్షల కోట్లు) నిలిచింది. ఇక మూడో స్థానంలో ఇండోనేషియాకు చెందిన హర్టోనో ఫ్యామిలీ (రూ. 3.66 లక్షల కోట్లు) ఉంటే... నాలుగో స్థానాన్ని రూ. 3.25 లక్షల కోట్ల



సంపదతో మిస్త్రీ కుటుంబం దక్కించుకుంది. అలాగే ఏడు, తొమ్మిదో స్థానాల్లో వరుసగా జిందాల్ (రూ. 2.44లక్షల కోట్లు), బిర్లా (రూ. 1.99లక్షల కోట్లు) ఫ్యామిలీలు నిలిచాయి.

## పేదప్రజల ఉన్నతికి మనం కృషి చేస్తే పార్టీ అధిష్టానం తప్పక గుర్తిస్తుంది సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి

**గాజువాక, నివాస్ న్యూస్ ఫిబ్రవరి 14**

పేద బడుగు బలహీన అట్టడుగు వర్గాల ప్రజల ఉ న్నతికి అభ్యున్నతికి అహర్నిశలు అనిర్వచనీయమైన రీతిలో శ్రమించిన ప్రతీ ఒక్కరినీ పార్టీ అధిష్టానవర్గం తప్పకుండా గుర్తించి మన ఉజ్వల భవితకు బాటలు వేస్తుందని వైయస్సార్సీపీ"ఉక్కు వాడ"గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త,టీఎన్ఆర్ విద్యా సంస్థల అధినేత తిప్పల దేవన్ రెడ్డి తన మనోభావనను వ్యక్తంచేశారు,గాజువాక నియోజకవర్గంలో ఉన్న మహా విశాఖ నగరపాలక సంస్థ(జీవీఎంసీ)74వ వార్డులోనున్న పార్టీ సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి స్వగృహంలో వైయస్సార్సీపీ ఎస్సీ విభాగం విశాఖ జిల్లా అధ్యక్షులు బోని శివరామకృష్ణ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు దేవరకొండ మార్కొండేయులు,విద్యార్థి సంఘం నేత కే కే రెడ్డి,తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువ జ్ఞాపిక పూలబొక్కెలతో ఘనంగా సత్కరించారు,ఈ మహత్తరమైన వేడుకలో గొందేశి ప్రకాష్ రెడ్డి,వానపల్లి ప్రసాదరావు,గొందేశి రమణారెడ్డి,గోర్స రాము,దేవాడ శ్యామ్ రెడ్డి,వివిధ విభాగాల పార్టీ శ్రేణులు,తదితరులు పాల్గొని సన్మానించారు.



# నేటి విద్యార్థినీ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు పట్ల దృష్టిని కేంద్రీకరించాలి హైకోర్టు సీనియర్ న్యాయవాది అండిబోయిన లక్ష్మీ





**గాజువాక నివాస్ న్యూస్ ఫిబ్రవరి 14**

నేటి విద్యార్థినీ విద్యార్థులు,యువతీ యువకులు తమ చిరుప్రాయం నుంచే విద్యతో పాటు క్రీడలు పట్ల కూడా అవగాహన పెంపొందించుకుని మీయొక్క ఉజ్వలమైన భవిష్యత్తును బంగారు బాటలు వేసుకోవాలని అంతర్జాతీయ క్రీడాకారిణి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు సీనియర్ న్యాయవాది,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యాత కార్పోరేషన్ మాజీ డైరెక్టర్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యాత సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు అండిబోయిన లక్ష్మీ అన్నారు,పెందుర్తి నియోజకవర్గంలోనున్న భాష్యం స్కూల్లో"ఇంట్రా జోనల్ స్పోర్ట్స్ మీట్"ను ఆహ్లాదకరమైన వాతావరణంలో అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు,ఈ మహత్తరమైన వేడుకకు అంతర్జాతీయ క్రీడాకారిణీ అండిబోయిన లక్ష్మీ హాజరై స్పోర్ట్స్ పతాకాన్ని ఆవిష్కరించి,కాగడాతో లైనింగ్ వెలిగించి క్రీడలను ప్రారంభించారు,అనంతరం జరిగిన సమావేశంలో క్రీడాకారులు,క్రీడాభిమానులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలు మానసిక వికాసానికి శారీరక దృఢత్వానికి ఎంతగానో ఉపయగపడతాయని,అంతేకాకుండా స్పోర్ట్స్ కోటాలో ప్రభుత్వ ఉద్యోగులు కూడా వస్తాయని,నేటి విద్యా విధానంలో పిల్లలు ఎంతో మానసిక ఒత్తిడికి గురవుతున్నారని. వాటిని అధిగమించాలంటే పిల్లలందరూ విద్యతో పాటు క్రీడల్లోనూ కూడా రాణించిన నాడే ఉజ్వలమైన భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తాయని,ఈ విషయంలో తల్లిదండ్రులు కూడా తమ చిన్నారులను క్రీడల్లో వెన్నుతట్టి ప్రోత్సహించాలని,ప్రతీ స్కూల్లోనూ క్రీడా మైదానాలు ఉండేలా చూసుకోవాలని సూచించారు,అంతేకాకుండా భాష్యం స్కూల్ యాజమాన్యం విద్యార్థినీ విద్యార్థులకు మంచి క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేసి పిల్లలు క్రీడల్లోనూ రాణించే విధంగా ప్రోత్సహిస్తున్నారని. అందుకు స్కూల్ యాజమాన్యాన్ని హృదయపూర్వకంగా అభినందిస్తున్నానని,ఈ కంప్యూటర్ యుగంలో పిల్లలు మొబైల్ ఫోన్లకు అలవాటు పడి ఎన్నో అనారోగ్యాలకు గురవుతున్నారని,అలా కాకుండా పిల్లలను క్రీడా మైదానాలకు తీసుకువెళ్లి అవుట్డోర్ గేమ్స్ ప్రోత్సహించాలని దాన్ని వలన పిల్లల్లో మానసిక శారీరక దృఢత్వం పెంపొందించగలరని తల్లిదండ్రులు హర్షధ్వానాల మధ్య సగౌరవంగా తెలియజేశారు,అనంతరం క్రీడల్లో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు ధృవీకరణ పత్రాలు బహుమతులను అంతర్జాతీయ క్రీడాకారిణిగా విశేషమైన ప్రాచుర్యాన్ని పొందిన అండిబోయిన లక్ష్మీ తన అమృత హస్తాల మీదుగా పంపిణీ చేశారు,ఈ సందర్భంగా స్కూల్లో ప్రీ ప్రైమరీ,ప్రైమరీ విద్యనభ్యసిస్తున్న చిన్నారులు ప్రదర్శించిన వివిధ రకాల నృత్యాలు,డ్రిల్,కరాటే విన్యాసాలు విక్షకులను ఎంతగానో అలరించాయి, అనంతరం పుల్వామా దాడిలో మృతిచెందిన అమరవీరులకు నివాళులు అర్పిస్తూ చిన్నారులు చేసిన ప్రదర్శన ఆహుతులను కంటతడి పెట్టించింది,ఈ మహత్తరమైన క్రీడా వేడుకలో"ఏపీ పవర్ గో గో లిఫ్టింగ్ అసోసియేషన్"అధ్యక్షులు, ప్రముఖ కార్మిక నేత,అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ బంగారు పతక విజేత అండిబోయిన అప్పారావు,ఐఎఫ్ఎంఎ అనిల్ బాబు,జెడ్ ఈవో వెంకట్,స్కూల్ ప్రిన్సిపాల్ జీవీ దీపిక,ప్రధానోపాధ్యాయులు టెన్సీ,విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు,న్యాయ నిర్ణేతలు,క్రీడాకారులు,క్రీడాభిమానులు ,విశ్లేషకులు ,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని చిన్నారులు ప్రదర్శించిన క్రీడా విన్యాసాలను వీక్షించి జేజేలు పలికారు.

# అమెరికా నుంచి అక్రమ వలసదారుల్ని భారత్‌కు తీసుకొస్తాంభారత ప్రధాని మోదీ సంచలన ప్రకటన



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్**

ఫిబ్రవరి 14 మరో రెండు విమానాల్లో ఫిబ్రవరి 15న భారత్ కు రాక 170-180 వలసదారులు ఉంటారని సమాచారం చట్టవిరుద్ధంగా ప్రవేశించే హక్కు లేదన్న భారత ప్రధాని వాషింగ్టన్ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఓ విడతగా విమానంలో కొందరు భారతీయుల్ని స్వదేశానికి తిప్పి పంపారు. దాంతో అమెరికా మన పౌరుల్ని బలవంతంగా భారత్‌కు పంపిస్తోందని, ప్రధాని నరేంద్ర మోదీ జోక్యం చేసుకోవాలని డిమాండ్లు వచ్చాయి. కానీ అమెరికా పర్యటనలో మోదీ సంచలన ప్రకటన చేశారు. అమెరికాలో అక్రమంగా నివాసం ఉంటున్న దేశ పౌరులను భారత్‌కు తిరిగి తీసుకొస్తామని నరేంద్ర మోదీ ప్రకటించారు. ఓ దేశంలో చట్ట విరుద్ధంగా ప్రవేశించిన వారికి, అక్కడ నివసించే హక్కు ఉండదన్నారు. మానవ అక్రమ రవాణాను అడ్డుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు. అక్రమ వలసల్ని ఏ దేశం సహించదని, ప్రపంచమంతా ఇది వర్తిస్తుందన్నారు. అమెరికా ప్రభుత్వంతో మాట్లాడి ఈ సమస్యకు పరిష్కారం చూపుతారని భావించిన వారికి ప్రధాని మోదీ బిగ్ షాకిచ్చారు. మరోవైపు అమెరికాలో చదువుకుంటున్న విద్యార్థులు, చదువుపూర్తయిన వారు రెస్టారెంట్లలో, బార్లలో, పెట్రోల్ బంకుల్లో కనుక కనిపిస్తే వారి వివరాలు ఆరా తీస్తుండటంతో భయాందోళన నెలకొంది. ఇటీవల పంజాబ్ యువకుడు డంకీ మార్గంలో అమెరికాకు వెళ్తూ మార్గం మధ్యలో చనిపోవడం కలకలం రేపింది.

మరో రెండు విమానాలలో భారత్‌కు

అక్రమ వలసదారులపై అమెరికా ఉక్కుపాదం మోపింది. ఇదివరకే పలు దేశాలకు చెందిన వారిని విమానాలలో వారి స్వదేశాలకు పంపించింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేపట్టిన డిపోర్టేషన్ ప్రక్రియలో భాగంగా 104 మంది ఇండియన్స్‌ను సైతం తిప్పి పంపింది. ఫిబ్రవరి 5న విమానంలో వారు భారత్ కు చేరుకున్నారు. ప్రధాని మోదీ అమెరికా పర్యటన సందర్భంగానూ మరో రెండు విమానాలలో కొందరు భారతీయులను స్వదేశానికి పంపిస్తున్నారు. ఇదివరకే ఓ విమానం బయలుదేరగా ఫిబ్రవరి 15న భారత్ చేరనున్న విమానంలో 170 నుంచి 180 మంది ఉంటారని సమాచారం. మరో విమానంలోనూ మరికొందర్ని భారత్‌కు తరలించేందుకు అమెరికా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# అన్ని నియోజకవర్గంలోనూ పార్టీ జెండాను ఎగురవేయాలి జిల్లా కార్యదర్శి బొండా యల్లాజీ రావు



**గాజువాక, నివాస్ న్యూస్ ఫిబ్రవరి 14**

ఉక్కు వాడగా విశేషమైన ప్రాచుర్యాన్ని పొందిన మన గాజువాక నియోజకవర్గంలో కూడా మన కమలం జెండా ఎగురవేసేలా ప్రతీ కార్యకర్త కూడా విశేషమైన కృషిని చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని,అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వాధినేత నరేంద్ర మోడీజీ సారథ్యంలో దేశ వ్యాప్తంగా అమలు జరుగుతున్న సంక్షేమ పథకాల వివరాలను ప్రతీ ఇంటికి చేరువ చేసే గురుతరమైన భాధ్యత మనందరిపై ఉందని భారతీయ జనతా పార్టీ(బీజేపీ)విశాఖపట్నం జిల్లా కార్యదర్శి బొండా యల్లాజీ రావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు,గాజువాక నియోజకవర్గంలో ఉన్న దువ్వాడ రామాలయంలో బీజేపీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జీ ఆదేశాల మేరకు విశాఖ జిల్లా అధ్యక్షులు పరశురామ్ రాజు,గాజువాక నియోజకవర్గం కన్వీనర్ డాక్టర్.కర్ణంరెడ్డి నరసింగరావు(కేఎన్ఆర్)ల సూచనలు మేరకు వడ్లపూడి గ్రామంలో మండలం పథాధికారుల సమావేశాన్ని ఆహ్లాదకరమైన వాతావరణంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది, ఈ మహత్తరమైన వేడుకకు, పార్టీ జిల్లా కార్యదర్శి బొండా యల్లాజీ రావు హాజరై జ్యోతీ ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు,అనంతరం జరిగిన సమావేశంలో మండల పథాధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశ ప్రధానమంత్రి, నరేంద్ర మోడీజీ భారతదేశ సార్వభౌమత్వం కోసం,హిందుత్వ పరిరక్షణ కోసం నీతి నిజాయితీలతో ధర్మంగా దేశ ప్రజలకు సుపరిపాలనను అందిస్తూ ప్రపంచ దేశాల్లో భారతదేశాన్ని"విశ్వ గురువు"గా తీర్చిదిద్ది పునీతం చేశారని,ఇటువంటి సిద్ధాంతం,నైతిక విలువలు,నీతి నిజాయితీ గల పార్టీలో పేద ప్రజల అభ్యున్నతికి పనిచేస్తున్న మనందరం ఎంతో ధన్యులమని,అఖండ భరతావని నిర్మాణం కొరకు అహర్నిశలు విశేషంగా శ్రమిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీజీ నాయకత్వాన్ని బలోపేతం చేయవలసిన బాధ్యత మనపై ఉందని ఆ దిశగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని అన్నారు,పార్టీ మండల అధ్యక్షులు చేబ్రోలు అశోక్ అధ్యక్షోపన్యాసం చేస్తూ గాజువాక నియోజకవర్గంలోనే ఆదర్శ మండలంగా వడ్లపూడి మండలాన్ని తీర్చిదిద్ది నాకు మండల అధ్యక్షులుగా అవకాశం కల్పించిన పూర్వపు మండల అధ్యక్షురాలు బొండా శ్రీదేవి,పార్టీ జిల్లా అధ్యక్షులు పరశురామ్ రాజు,గాజువాక కన్వీనర్ డాక్టర్.కరణంరెడ్డి నరసింగ రావు(కేఎన్ఆర్),జిల్లా కార్యదర్శి బొండా యల్లాజీ రావు లకు ముందుగా నా హృదయపూర్వక ధన్యవాదాలు కృతజ్ఞతలను తెలియజేస్తున్నానని,అంతేకాకుండా పార్టీ అధిష్టానం నాపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను చిత్తశుద్ధితో అమలు చేసి పార్టీని మరింతగా బలోపేతం చేస్తానని హామీనిచ్చారు,ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని అధ్యక్షునితోపాటుగా ఇద్దరు ప్రధాన కార్యదర్శులు,ఆరుగురు ఉపాధ్యక్షులు,ఆరుగురు కార్యదర్శులు,సీనియర్ నాయకులు ఏవీ రమణ రావు కోశాధికారిగా,పదహారు మంది పథాధికారులను ఈ సమావేశంలో ఎన్నుకోవడం జరిగింది,ఈ మహత్తరమైన వేడుకలో జిల్లా ప్రధాన కార్యదర్శి మోటూరు బాబురావు,రాజేశ్వర ప్రసాద్,జైశ్వాల్,చైతన్య,చందన శిల్ప,నరసింహులు,జనార్దన్,మహేష్,శెట్టి,మనికేష్,నాగ స్వాతి,శ్రీనివాస్,గీతా సింగ్,మహిళలు,గృహిణులుతదితరులు పాల్గొని భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కార్యచరణ రూపొందించుకున్నారు.

# వల్లభనేని వంశీకి 14 రోజుల రిమాండ్



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్**

ఫిబ్రవరి 14 గన్నవరం వైకాపా నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి విజయవాడ కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. ఆయనతోపాటు ఈ కేసులో నిందితులుగా ఉన్న లక్ష్మీపతి, కృష్ణప్రసాద్‌కు కూడా న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించారు. వంశీని హైదరాబాద్‌లో అరెస్టు చేసిన పోలీసులు గురువారం రాత్రి విజయవాడ కోర్టులో హాజరుపరిచారు. ప్రభుత్వం తరఫున వీరగంధం రాజేంద్ర ప్రసాద్, వంశీ తరఫున పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపించారు. రాత్రి 11 నుంచి అర్ధరాత్రి 1.45 వరకు ఇరుపక్షాల వాదనలు కొనసాగాయి. ఈ వాదనలు కొలిక్కి రాకపోవడంతో న్యాయమూర్తి అదనంగా మరో అరగంటపాటు వాదనలు విన్నారు. అనంతరం ముగ్గురికీ 14 రోజుల చొప్పున రిమాండ్ విధించారు. మరోవైపు వంశీ రిమాండ్ రిపోర్టులో పోలీసులు కీలక అంశాలు వెల్లడించారు. సత్యవర్ధన్‌ను బెదిరించడంలో వంశీ కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. మరణ భయంతోనే వంశీ అనుచరులు చెప్పినట్లు సత్యవర్ధన్ చేశాడని పోలీసులు గుర్తించారు. " వంశీకి నేర చరిత్ర ఉంది. అతనిపై ఇప్పటి వరకు 16 క్రిమినల్ కేసులు ఉన్నాయి. ఎన్టీఆర్ జిల్లా సీపీ ఆదేశాలతో 4 ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశాం. విశాఖ పోలీసుల సమాచారంతో విజయవాడ తీసుకొచ్చాం. ఈ కేసులో ఏ9గా ఉన్న రామును కలవాలని వంశీ బలవంతం చేశారు. సత్యవర్ధన్ ఫిర్యాదును వెనక్కి తీసుకోవడంలో ఏ7, ఏ8 కీలకంగా వ్యవహరించారు" అని పోలీసులు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. తెదేపా కార్యాలయంలో పని చేసే సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేసి దాడి చేశారన్న అభియోగంపై గురువారం ఉదయం వంశీని ఏపీ పోలీసులు హైదరాబాద్‌లో అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. వంశీతో పాటు మరికొందరిపై అట్రాసిటీ యాక్ట్ ప్రకారం నాన్‌బెయిలబుల్ సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. వంశీని హైదరాబాద్‌లో అరెస్టు చేయగా. ఇదే కేసులో నిందితులుగా ఉన్న ఎలిమినేని శివరామకృష్ణ ప్రసాద్, నిమ్మ లక్ష్మీపతిని విజయవాడలో అరెస్టు చేశారు. మరోవైపు విజయవాడ పడమట పోలీస్ స్టేషన్‌లో సత్యవర్ధన్ వాగ్మూలం నమోదు చేశారు. వంశీని విజయవాడ తీసుకొచ్చి కృష్ణ లంక పోలీస్‌స్టేషన్‌లో దాదాపు 8 గంటల పాటు పోలీసులు ప్రశ్నించారు. అనంతరం వంశీతోపాటు మిగతా నిందితులకు విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో వైద్య పరీక్షల అనంతరం న్యాయమూర్తి ఎదుట హాజరుపర్చారు.

# బుల్లెట్ నడిపిన దళిత విద్యార్థి చేతులు నరకడం దాష్టీకం: ఎస్ఎఫ్ఐ




**నివాస్ న్యూస్ ప్రతినిధి**

హైదరాబాద్: బుల్లెట్ బండి నడుపుతున్నందుకు దళిత విద్యార్థి చేతులు నరికిన దారుణ ఘటన తమిళనాడులో చోటుచేసుకుంది. ఈ ఘటనను ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. తమిళనాడు లోని శివ గంగై జిల్లా మానామదురైకి చెందిన దళిత యువకుడు అయ్యసామి స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడో ఏడాది చదువుతున్నాడు. అతడికి బుల్లెట్ బైక్ ఉండటం మరో సామాజిక వర్గానికి చెందిన ముగ్గురు యువకులకు కంటగింపుగా మారింది. బుధవారం అయ్యసామి తరగతులు ముగిసిన తర్వాత బండిపై ఇంటికి వెళ్తుండగా ముగ్గురు విద్యార్థులు అడ్డుకుని " షెడ్యూల్డ్ కులంలో పుట్టిన నువ్వు బుల్లెట్ ఎలా నడుపు తావ్? " అంటూ రెండు చేతులు నరికేశారు. అనంతరం బాధిత విద్యార్థి ఇంటికెళ్లి విధ్వంసం సృష్టించారు. ఘటనలో తీవ్రంగా గాయపడిన యువకుడు ప్రస్తుతం మదురై రాజాజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతడికి చేతులు అతికించే శస్త్రచికిత్స నిర్వహించనున్నారు. ఘటనపై పోలీసులు అట్రాసిటీ కేసు నమోదు చేసి దాడికి పాల్పడిన వినోద్, ఆది ఈశ్వరన్, వల్లరసులను అరెస్టు చేశారు. ఈ దుర్మార్గమైన దారణమైన కులదురంకార చర్యను ఈ దుర్మార్గానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తమిళనాడు ప్రభుత్వాన్ని ఎస్ఎఫ్ఐ కోరుతుంది.

# ఆటో ఢీకొని ఇద్దరు సీఆర్పీలు మృతి..

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

భీంగల్ :ఈరోజు మెదక్ జిల్లా చేగుంట మండలం మక్క రాజుపేట కాంప్లెక్స్ పరిధిలో సమగ్ర శిక్ష లో పనిచేయుచున్న ఇద్దరు సిఆర్పిలు శ్రీనివాస్ రమేష్ వారి యొక్క విధులు ముగించుకొని ఎమ్మార్సీ చేగుంటకు చేరుకునే క్రమంలో కల్వాల్ పల్లి వద్ద ఆటోను ఢీ కొట్టి ఇద్దరు సిఆర్పిలు మృతి చెందినారు. ప్రభుత్వం వారి కుటుంబాలని ఆదుకోవాలని కోరారు. అంత్యక్రియ ఖర్చులు కూడ ప్రభుత్వమే భరించాలి. ఈ కార్యక్రమం లో సి ఆర్ పీ లు నరేందర్ సంతోష్ బాలరాజ్, మిస్ రవి బాబు సి ఓ నరేష్ ఐ ఇ ఆర్పీ లు జెలందర్ కిషన్ ఉన్నారు.

# కల్లుగీత సహకార సంఘం అధ్యక్షుడిగా ఆరేపల్లి వెంకటేష్ గౌడ్



**నివాస్ న్యూస్ ప్రతినిధి**


అశ్వారావుపేట : అశ్వారావుపేట కల్లుగీత సహకార సంఘం ఎన్నికలు శుక్రవారం నిర్వహించారు.అధ్యక్షుడిగా ఆరేపల్లి వెంకటేష్ గౌడ్ (గోవింద్ ) ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎలక్షన్ ఆఫీసర్ కె. రమేష్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ ఎన్నిక లో అధ్యక్షుడి గా ఆరేపల్లి వెంకటేష్ గౌడ్ (గోవింద్), కార్యదర్శిగా మోర్ల దుర్గారావు గౌడ్, ఉపాధ్యక్షుడు గా ఆరేపల్లి రామ గౌడ్ ని ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక కార్యక్రమంలో అశ్వారావుపేట పట్టణ గౌడ పెద్దలు ఆరేపల్లి సాంబశివరావు,నాయుడు శ్రీను,ఆరేపల్లి సత్యనారాయణ,ఆరేపల్లి కొండయ్య, బుర్ర నాగరాజు, పి.మురళి, బి. అంజయ్య, బి. వెంకన్న బాబు, కల్లుగీత వృత్తిదారులు మరియు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఆరేపల్లి గోవింద్ మాట్లాడుతూ తనకు ఇచ్చిన అవకాశాన్ని పెద్దల,తోటి సభ్యుల సహకారంతో కలిసి పని చేస్తానని, తమ సంఘం పరిధిలో ఉన్న కల్లు గీత వృత్తి దారులకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు అమలకు తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు.పట్టణ గౌడ పెద్దలు మాట్లాడుతూ కల్లుగీత వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలు ఏమైనా ఉంటే తమ నూతన అధ్యక్షుడికి తెలియజేయాలని కోరారు, పట్టణంలో తాటి చెట్లు కనుమరుగు అవుతున్న నేపథ్యంలో కల్లుగీత వృత్తి దారులకు ప్రభుత్వం తాటి చెట్లు పెంచుకోవడానికి స్థలం కేటాయించాలని, అలాగే 50 సంవత్సరాలు దాటిన కల్లుగీత వృత్తి దారులకు పెన్షన్ అమలు చేయాలని,చెట్టు మీద నుండి కింద పడ్డ కల్లుగీత వృత్తి దారులకు హాస్పటల్ కి అయ్యే ఖర్చు, సహజ మరణం కి కూడా బీమా కల్పించాలి డిమాండ్ చేసారు.

# స్టేషన్ బెల్ ఇవ్వడం కోసం 30000 లంచం తీసుకుని ఏసీబీకి చిక్కిన ఎస్.ఐ



వికారాబాద్ జిల్లా నివాస్ న్యూస్ ఫిబ్రవరి 14 ఫిర్యాదుదారునికి మరియు అతని కుటుంబ సభ్యులకు ధారూర్ రక్షక భట నిలయం లో నమోదు కాబడిన ఒక కేసు లో స్టేషన్ బెయిలు ఇవ్వడం కోసం మరియు అతని కుమారుని పేరును కేసు లో నుండి తీసివేసేందుకు రూ.30,000/- లంచం తీసుకుంటూ తెలంగాణ అనిశా అధికారులకు పట్టుబడిన వికారాబాద్ జిల్లా, ధారూర్ రక్షక భటనిలయం లోని ఎస్.ఐ పి. వేణుగోపాల్ గౌడ్ మరియు అతని డ్రైవరు-కె. బీరప్ప.

# మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది రాణా ను భారత్ కు అప్పగించేందుకు ట్రంప్ గ్రీన్ సిగ్నల్?



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 14**

ముంబై ఉగ్రదాడుల్లో నిందితుడిగా ఉన్న తహవ్వూర్ రాణాని భారత్‌కి అప్పగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆమోదం తెలిపారు. వైట్ హౌస్‌లో ద్వైపాక్షిక సమావేశం తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో కలిసి జరిగిన సంయుక్త విలేకరుల సమావేశంలో ఆయన ఈ ప్రకటన చేశారు. ముంబై ఉగ్రవాది దాడి కుట్రదారుల్లో ఒకరైన తహవ్వూర్ రాణా,ను, ప్రపంచంలోని అత్యంత దుర్మార్గులలో ఒకరిని భారతదేశంలో న్యాయం ఎదుర్కొనేందుకు అప్పగించడానికి మా పరిపాలన ఆమోదం తెలిపిందని ప్రకటించడానికి నేను సంతోషంగా ఉన్నానని, డోనాల్డ్ ట్రంప్ అన్నారు.. అతను న్యాయం ఎదుర్కొనేందుకు భారతదేశానికి తిరిగి వెళ్తున్నాడు" అని ట్రంప్ అన్నారు.ముంబై ఉగ్రవాద దాడుల్లో దోషిగా తేలిన రాణా ప్రస్తుతం అమెరికా లాస్ ఏంజిల్స్ జైలులో ఉన్నారు. రాణాను అప్పగించాలని భారత్ నుంచో ఒత్తిడి తెస్తోంది. పాకిస్తాన్ మూలానికి చెందిన కెనెడియన్ పౌరుడైన రాణా, ఉగ్రవాద దాడుల్లో కీలక వ్యక్తి అయిన "దౌద్ గిలానీ"గా పిలువబడే పాకిస్తానీ అమెరికన్ ఉగ్రవాది డెవిడ్ కోల్మన్ హెడ్లీతో సంబంధం కలిగి ఉన్నాడు. దాడుల కోసం హెడ్లీ లష్కరే తోయిబా ఉగ్రసంస్థకు సాయం చేశాడు. ప్రపంచ వ్యాప్తంగా రాడికల్ ఇస్లామిక్ ఉగ్రవాద ముప్పుని ఎదుర్కోవడానికి భారత్, అమెరికా గతంలో ఎన్నడూ లేని విధంగా కలిసి పనిచే సాయి,అన్నారు. డోనాల్డ్ ట్రంప్ నేరస్థుల అప్పగింతకు అనుమతి ఇచ్చినందుకు ట్రంప్‌కు ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలిపారు. రెండు దేశాలు వివిధ రంగాల్లో తమ సహకారాన్ని బలోపేతం చేసుకోవడానికి అంగీకరించాయి. వాణి జ్యం, ఇంధనం, రక్షణ రంగాల్లో పలు ఒప్పందాలు జరిగాయి.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలి...

## సీఎం పర్యటనలో ఎటువంటి సమస్యలు తలెత్తకూడదు...

## ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మంత్రి కి స్వాగతం పలికిన శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ...





కందుకూరు నివాస్ న్యూస్ ప్రతినిధి – రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన ఏర్పాట్లు పరిశీలించుటకు కందుకూరు విచ్చేసిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి కి ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరావు స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించారు. రేపు అనగా శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా కందుకూరు పట్టణానికి విచ్చేయుచున్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు పర్యటనపై దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కలెక్టర్ ఓ ఆనంద్, శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు , ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ సబ్ కలెక్టర్ ఆఫీస్ లో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ సీఎం పర్యటనలో ఏటువంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు మరియు పోలీసులు సమన్వయంతో పనిచేసి పర్యటన విజయవంతం చేయాలని సూచించారు..ముందుగా పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో సభా ప్రాంగణం వద్ద ఏర్పాట్లు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని చూడాలని పోలీస్ శాఖ వారికి సూచించారు. ముఖ్యమంత్రి హెలిప్యాడ్ ప్రాంతం లో దిగి, తిరిగి కార్యక్రమం పూర్తయి వెళ్లే వరకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని మంత్రివర్యులు తెలియజేశారు... కందుకూరు పట్టణంలోని శ్రీ శ్రీ శ్రీ అంకమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారిని దేవాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి , స్థానిక శాసనసభ్యులు శ్రీ ఇంటూరి నాగేశ్వరరావు మరియు ఒంగోలు శాసనసభ్యులు శ్రీ దామచర్ల జనార్ధన్ , మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం తో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం అధికారులు మంత్రి కి ఆలయ నమూనాను మరియు ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి వివరించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కృష్ణకాంత్, సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ, నెల్లూరు నగర కార్పొరేషన్ కమిషనర్ సూర్య తేజ, డి.ఎస్.పి బాలసుబ్రమణ్యం, మున్సిపల్ కమిషనర్ కే అనూష మరియు ఇతర శాఖల ఉన్నతాధికారులు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు..

# ఏళ్ళు గడిచిన అర్హులైన వారికిఇంటిస్థలం లేదు.. నిర్మాణం లేదు

కర్నూలు .నివాస్ న్యూస్ ప్రతినిధి ప్రభుత్వాలు ఎన్ని మారిన పేదల తలరాతలు మారడం లేదని 24 వ వార్డు సిపిఎం నాయకులు శేషాద్రి అన్నారు. అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు, ఇంటి నిర్మాణాలు చేసి ఇచ్చే ప్రభుత్వాలు లేక ప్రజలు బాడుగ ఇండ్లలో ఉంటూ పేదరికాన్ని అనుభవిస్తూ ఉన్నారని, సొంతింటి కల నెరవేరడం లేదని ఆయన అన్నారు. శుక్రవారం పేదలైన అర్హులకు ఇచ్చిన ఇంటిపట్టాకు స్థలము, ఇల్లులేని అర్హులైన వారందరికీ ఇంటి స్థలం ఇవ్వాలని, టిడ్కో ఇల్లు వెంటనే లబ్ధిదారులకు కేటాయించాలని, 2008 లో మాజీ ఎం.ఎల్.ఏ గఫూర్ జగన్నాథం గట్టులో నిర్మించిన గృహాలను ఆనాటి లబ్ధిదారులకు గృహ నిర్మాణం పూర్తి చేసి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ 60వ సచివాలయం ధర్నా నిర్వహించారు.

# టంగుటూరులో పర్యటించిన రాష్ట్ర వైసీపీ పార్టీ అధికార ప్రతినిధి వరి కూటి అశోక్ బాబు.



సింగరాయకొండ నివాస్ న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 14. ప్రకాశం జిల్లా టంగుటూరులో శుక్రవారం నాడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వేమూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త వరి కూటి అశోక్ బాబు టంగుటూరులోఒక ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆయన ఇక్కడికి వచ్చారు, అనంతరం ఆయన రాకను గమనించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు నాయకులు వరి కూటి అశోక్ బాబుని కలిసేందుకు అధిక సంఖ్యలో తరలివచ్చారు ఒక ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొని అక్కడ ఆ కార్యక్రమంలో అశోక్ బాబుని ప్రత్యేకంగా ఆహ్వానించారు వారి ఆహ్వానం మేరకు అశోక్ బాబు కార్యక్రమానికి రావడం జరిగింది , ఆయన్ని కలిసి నాయకులు కార్యకర్తలు అభిమానులు కలిసినారు

# బిపిసిఎల్ మాకొద్దు మా గ్రామమే మాకు ముద్దు.అలాగాయపాలెంలో నాలుగు పంచాయతీల గ్రామస్తుల సమావేశం.






ఉలవపాడు నివాస్ న్యూస్ ప్రతినిధి ఉలవపాడు మండలంలోని సముద్ర తీరాన రామాయపట్నం చాకిచర్లపెదపట్టపాలెం అలగాయపాలెం కరేడు పంచాయతీల పెద్దల సమావేశం శుక్రవారంఏర్పాటు చేశారు ఈ సమావేశంలో పెద్దలు మాట్లాడుతూ భారత పెట్రోలియం సంస్థను మన నాలుగు పంచాయతీల సముద్ర తీరప్రాంతంలో ఏర్పాటుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సన్నద్ధమవుతున్నాయని అందిన సమాచారం మేరకు నాలుగు పంచాయతీల ప్రజలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఎట్టి పరిస్థితుల్లోనూ మాగ్రామాలను వదిలి వెళ్ళేది లేదే అని వారి భీష్మించుకుని కూర్చున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూమన భూములను ప్రభుత్వానికి ఇచ్చిన మనం సర్వం కోల్పోతామని పాలకులుఇచ్చిన మాటలు నెరవేర్చే క్రమంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని రానున్న క్లిష్ట పరిస్థితిని

దృష్టిలో ఉంచుకొని నాలుగు పంచాయతీల ప్రజలు ఏకతాటితో ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాలుగు పంచాయతీల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# పవన్ కళ్యాణ్ నుంచి ఆ విషయం నేర్చుకోవాల్సిందే!



హీరోయిన్లు ఎవరైనా సరే టాలీవుడ్ నుంచి బాలీవుడ్ కు వెళ్తారు. కానీ నిధి అగర్వాల్ మాత్రం బాలీవుడ్ నుంచి టాలీవుడ్ కు వచ్చి ఇక్కడే సెటిలైపోయింది. నిధి అగర్వాల్ మాత్రం బాలీవుడ్ నుంచి టాలీవుడ్ కు వచ్చి ఇక్కడే సెటిలైపోయింది. మున్నా మైఖేల్ సినిమాతో హిందీ సినీ పరిశ్రమకు పరిచయమైన నిధికి ఆ సినిమా తర్వాత తెలుగులో అవకాశాలొచ్చాయి. దీంతో అమ్మడు టాలీవుడ్ లోనే సినిమాలు చేసుకుంటూ ఇక్కడే ఉండిపోయింది. తాను ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా వచ్చానని, సినిమాల్లోకి రావడమే తనకు సక్సెస్ తో సమానమని చెప్తున్న నిధి, తాను నమ్మిన కథలను మాత్రమే సెలెక్ట్ చేసుకుని, వాటిపైన మాత్రమే ఫోకస్ చేస్తానని అంటోంది. వరుసగా కమర్షియల్ సినిమాలు చేయడానికి తానేమీ హీరోని కాదని, ఒకవేళ అలా చేసినా అన్నీ ఒకే తరహా సినిమాలు చేస్తున్నానని విమర్శిస్తారని, అందుకే గొప్ప కథలను ఎంచుకుని మరీ చేస్తున్నట్టు నిధి పేర్కొంది అయితే కెరీర్ స్టార్టింగ్ నుంచి యంగ్ హీరోలతోనే సినిమాలు చేసుకుంటూ వచ్చిన నిధి ఒక్క స్టార్ హీరోతో కూడా కలిసి నటించింది లేదనుకుంటున్న టైమ్ లో అమ్మడికి ఒకేసారి పవన్ కళ్యాణ్ హీరోగా తెరకెక్కుతున్న హరిహర వీరమల్లుతో పాటూ పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న ది రాజా సాబ్ సినిమాలో అవకాశాలొచ్చాయి. ఒకేసారి ఇద్దరు స్టార్ హీరోల సరసన ఛాన్స్ రావడంతో నిధి కెరీర్ టర్న్ అయిపోతుం దనుకున్నారంతా. కానీ ఆ సినిమాలు ఇప్పటివరకు రిలీజైంది లేదు. ఏదో కారణాలతో సినిమాలు వాయిదాల మీద వాయిదాలు పడుతుండటంతో చేసేదేమీ లేక నిధి ఆ సినిమాల రిలీజుల కోసం వెయిట్ చేస్తుంది. ఇదిలా ఉంటే ఆ ఇద్దరు హీరోలతో కలిసి నటించిన వర్క్ ఎక్స్‌పీరియెన్స్ ను నిధి తాజాగా ఓ ఇంటర్వ్యూలో షేర్ చేసుకుంది. లైలా స్థానం ఎంతంటే? వీరమల్లు కోసం తాను ప్రత్యేకంగా గుర్రపు స్వారీ, కథక్ నేర్చుకున్నానని, పవన్ తో కలిసి నటించే అవకాశం రావడమే తన అదృష్టంగా భావిస్తున్నట్టు చెప్పిన ఆమె, ఆయన సెట్స్ లో ఉన్నప్పుడు ఎంతో ఏకాగ్రతతో ఉంటారని, యాక్షన్ అని చెప్పగానే చుట్టుపక్కల ఏం జరుగుతుందో కూడా పట్టించుకోకుండా తన పాత్రలోకి వెళ్తారని, ఆయన్ను చూసి ఆ క్వాలిటీని అలవాటు చేసుకోవాలనుకుంటున్నట్టు చెప్పింది నిధి.

# కన్నప్పకు ప్రభాస్ షాకింగ్ రెమ్యూనరేషన్!



ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాను మంచు మోహన్ బాబు భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నాడు. మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్టుగా రూపొందుతున్న సినిమా కన్నప్ప. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాను మంచు మోహన్ బాబు భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నాడు. ఇదిలా ఉంటే ఈ సినిమాలో ప్రభాస్ ఓ కీలక పాత్ర లో నటిస్తున్న విషయం తెలిసిందే. కన్నప్పలో ప్రభాస్ పాత్ర చాలా కీలకంగా ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో ప్రభాస్ నటిస్తున్నాడన్న వార్త బయటకు రాగానే కన్నప్పపై ఉన్నట్టుండి ఒక్కసారిగా హైప్ భారీగా పెరిగింది. ఇప్పటికే ఈ మూవీ నుంచి ప్రభాస్ పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్ ను కూడా మేకర్స్ రివీల్ చేశారు. దీంతో కన్నప్పలో కీలక పాత్ర చేస్తున్న ప్రభాస్ రెమ్యూనరేషన్ ఎంత అని తెలుసుకోవాలని అందరూ ఆసక్తిగా ఉన్నారు. మామూలుగా అయితే ప్రభాస్ ఒక్కో సినిమాకు రూ.100 కోట్ల నుంచి రూ.150 కోట్ల వరకు బడ్జెట్ ను బట్టి ఛార్జ్ చేస్తుంటాడు. అది కాకుండా కొన్ని సార్లు లాభాల్లో వాటా కూడా ఇస్తుంటారు నిర్మాతలు. అంతటి డిమాండ్ ఉన్న ప్రభాస్ కన్నప్ప సినిమా కోసం ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా ఈ సినిమాను చేశాడట. కేవలం తమ ఫ్యామిలీతో ఉన్న అనుబంధంతోనే ప్రభాస్ ఈ సినిమాను చేశాడనే విషయాన్ని స్వయంగా మంచు విష్ణు వెల్లడించాడు. ఏప్రిల్ 25న రిలీజ్ కానున్న ఈ సినిమాకు జాతీయ స్థాయిలో ప్రభాస్ కు ఉన్న క్రేజ్ కలిసొచ్చే ఛాన్సుంది. ఈ సినిమాలో ప్రభాస్ తో పాటూ మోహన్ లాల్ కూడా నటించగా, ఆయన కూడా కన్నప్ప సినిమాను ఎలాంటి రెమ్యూనరేషన్ లేకుండా ఫ్రీ గానే చేశాడని విష్ణు తెలిపాడు. ఇదిలా ఉంటే ప్రస్తుతం ప్రభాస్ వరుస సినిమాలతో చాలా బిజీగా ఉన్నాడు. మారుతి దర్శకత్వంలో ది రాజా సాబ్ తో పాటూ హను రాఘవపూడి దర్శకత్వంలో ఫౌజీ సినిమాలు చేస్తున్న ప్రభాస్ ఆ తర్వాత సందీప్ రెడ్డి వంగాతో స్పిరిట్ సినిమానే కాకుండా కల్కి2, సలార్2 సినిమాలను కూడా పూర్తి చేయాల్సి ఉంది.

# విశ్వంభర ఇప్పట్లో వచ్చేలా లేడుగా!



సోషియో ఫాంటసీ జానర్ లో రూపొందుతున్న ఈ సినిమాను సమ్మర్ లో రిలీజ్ చేస్తారని ఎప్పట్నుంచో వార్తలొస్తున్నాయి. ఎంతో నమ్మకంగా చేసిన భోళా శంకర్ సినిమా డిజాస్టర్ అవడంతో ఆ తర్వాతి సినిమా విషయంలో చాలా జాగ్రత్తలు, గ్యాప్ తీసుకుని మరీ మెగాస్టార్ చిరంజీవి తన తర్వాతి సినిమాను బింబిసార ఫేమ్ వశిష్ట దర్శకత్వంలో చేయడానికి నిర్ణయం తీసుకున్నాడు. విశ్వంభర అనే టైటిల్ తో తెరకెక్కుతున్న ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తుంది. వాస్తవానికి ఈ సినిమాను సంక్రాంతికే రిలీజ్ చేద్దామనుకున్నారు. కానీ సినిమా షూటింగ్ పూర్తి అవకపోవడం, రామ్ చరణ్ నటించిన గేమ్ ఛేంజర్ ను సంక్రాంతికి రిలీజ్ చేయాలని నిర్మాత దిల్ రాజు కోరడంతో చిరూ తన సినిమాను పోస్ట్ పోన్ చేసుకున్నాడు. ఆ తర్వాత విశ్వంభరను సమ్మర్ కానుకగా రిలీజ్ చేద్దామనుకున్నారు. లైలా స్థానం ఎంతంటే? సోషియో ఫాంటసీ జానర్ లో రూపొందుతున్న ఈ సినిమాను సమ్మర్ లో రిలీజ్ చేస్తారని ఎప్పట్నుంచో వార్తలొస్తున్నాయి. కానీ ఇప్పుడు పరిస్థితులు చూస్తుంటే విశ్వంభర రిలీజ్ ఇంకా లేటవుతుందని అంటున్నారు. సినిమాకు సంబంధించిన వీఎఫ్ఎక్స్ వర్క్స్ చాలా ఆలస్యంగా జరుగుతుండటమే దీనికి ప్రధాన కారణమని తెలుస్తోంది. వీఎఫ్ఎక్స్ ప్రధానంగా తెరకెక్కుతున్న సినిమా కావడంతో విజువల్ ఎఫెక్ట్స్ విషయంలో డైరెక్టర్ వశిష్ట చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నాడట. తను ఆశించిన అవుట్‌పుట్ వచ్చేవరకు కాంప్రమైజ్ అవడం లేదట. టీజర్ విషయంలో వచ్చిన నెగిటివిటీని దృష్టిలో పెట్టుకునే వశిష్ట ఇంత జాగ్రత్త పడుతున్నట్టు తెలుస్తోంది. దీన్ని బట్టి చూసుకుంటే విశ్వంభర మరింత ఆలస్యమవడం ఖాయమని అర్థమవుతుంది. ఈ సినిమాలో త్రిష హీరోయిన్ గా నటిస్తుండగా, ఆస్కార్ విజేత కీరవాణి ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నాడు.

## నివాస్ న్యూస్ సినిమా



అవనీత్ కౌర్ హాట్ ఇన్ శారీ